విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23 జనవరి 2023

ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపుతేనే ప్రజల సమస్యలు తీరుతాయని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని నల్లగొండ గ్రామంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ప్రజలకు తెలియజేశారు. పవన్ గౌడ్ ,అనిల్ గౌడ్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్ ,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి ,మాజీ ఎంపీపీ అడ్వకేట్ ప్రతాప్ నాయుడు, టిడిపి నాయకులు వాల్మీకి కేశప్ప ,తలారి మస్తానప్ప,కురుబ శివన్న,బందా నవాజ్, పులికొండా,కురుబ సురేష్ పాల్గొన్నారు.

భూమి లేని గిరిజనులకు భూ పంపిణీ చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్రంలో భూమిలేని నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు దళితులు చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. భూమిలేని గిరిజనులకు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సు మేరకు గిరిజన అడవి హక్కుల చట్టం ద్వారా భూ పంపిణీ చేయాలన్నారు.ఇళ్ళు లేని పేద గిరిజనులకు మూడు సెంట్ల స్థలంలో ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 సంవత్సరాల పరిమితితో 2013 లోనే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకొని రావడం జరిగిందని గుర్తు చేశారు.అయితే సబ్ ప్లాన్ వల్ల దళిత గిరిజనులకు కొంతవరకు మాత్రమే నిధులు మంజూరయ్యాయని పూర్తిస్థాయిలో ఉపయోగపడలేదని అసహనం వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కాలపరిమితి 2023 మార్చి నాటికి పూర్తి కావస్తోందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆ సబ్ ప్లాన్ చట్టాన్ని ఏపీ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి,ఏపీ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించాలని గిరిజన ప్రాంతాల్లో స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు.గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఏపీజీఎస్ జిల్లా అధ్యక్షుడు రమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవ రెడ్డి, గిరిజన సమైక్య జిల్లా నాయకులు నాగరాజ నాయక్, తిప్పు నాయక్,నారాయణ,ముత్యాలు, నారాయణస్వామి, లక్ష్మనాయక్, వెంకటేశ్ నాయక్,ధన తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రిలిమినరీ పరీక్షలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని జిల్లాఎస్పీ ఫక్కీరప్ప పరిశీలించారు. అనంతరం ఎస్పీ ఫక్కీరప్ప మీడియాతో మాట్లాడుతు జిల్లాలో జరుగుతున్న కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, సజావుగా పరీక్షల ప్రక్రియ జరుగుతోందన్నారు. జిల్లాలో 47 ఎగ్జామ్స్ సెంటర్లు ఉన్నాయి. అనంతపురం, గుత్తి రీజన్ లలో 24055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లైయింగ్ స్క్వాడ్ డీఎస్పీల నేతృత్వంలో సంచరిస్తున్నాయి. మాల్ ప్రాక్టీస్ , మాస్ కాఫీయింగ్ జరుగకుండా ఈ బృందాలు పర్యవేక్షిస్థాయి.ఎగ్జామ్స్ సెంటర్స్ వెలుపల 144 సెక్షన్ అమలులో పెట్టాం. పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు మూసేయించాం. ప్రశాంతంగా సజావుగా పరీక్షలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు,మధ్యహ్నం 1 గంటతో పరీక్షలు ముగిశాక ఆ పత్రాలు స్ట్రాంగు రూంలకు వెళ్లేంత వరకు పటిష్ట భద్రతా చర్యలు ఉంటాయ న్నారు.జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, అనంతపురం ఇన్ఛార్జి డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, త్రీటౌన్ సి.ఐ కత్తి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. అనంతపురం, గుత్తి రీజనల్ పరిధిల్లో ఈరోజు జరిగిన కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షలకు 22,808 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతపురంలో 34 పరీక్షా కేంద్రాలు, గుత్తిలో 13 పరీక్షా కేంద్రాల్లో ఈరోజు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 24055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఇందులో 22,808 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1247 మంది గైర్హాజరయ్యారు.

కళ్యాణమండపం నిర్మాణానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాయదుర్గం పట్టణంలో నిర్మిస్తున్న వాల్మీకి మహర్షి కళ్యాణ మండపం నిర్మాణంకు మండలంలోని వులకుర్తి గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి పార్టీ నాయకుడు చంద్ర తన వంతు సహాయంగారూ.10,116 నగదు ఆదివారం వాల్మీకి నాయకులకు అందించారు. దాదాపు ఓక కోటి రూపాయలతో నిర్మించినదాల్చిన కల్యాణ మండపం నిర్మాణం కొరకు పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగకరమైన ఈ మండపానికి ఆర్థిక సహాయం చేయటం చాలా సంతోషకరమైన విషయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వైసీపీ నాయకుడు రఘు, బోయపాటి ప్రకాశ్, అదే సామజిక వర్గానికి చెందిన నారాయణ స్వామి, అజయ్ టైలర్ రఘు, ముఖ్య సలహాదారు రాజప్ప, బండి చంద్రశేఖర్, తిమ్మప్ప,మలకన్న, తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదలు తొలగింపు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని వి.కొత్తకోట గ్రామం సర్పంచ్ ఎస్.తిమ్మరాజు ఆధ్వర్యంలో ఆదివారం హవళిగి వెళ్లె దారిలో దారికి ఇరువైపులా ముళ్ల కంప చెట్లను రైతులకు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ దృష్టికి రావటంతో ఆయన జెసిబి ద్వారా ముళ్ల కంపు తొలగింపు చేశారని సర్పంచ్ తిమ్మరాజు తెలిపారు.

నేడు, రేపు రాప్తాడు రైల్వే గేట్ మూసివేత

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు సమీపంలో ఉన్న రాప్తాడు రైల్వేగేట్‌ను రెండు రోజుల పాటు మూసివేయనున్నట్లు రైల్వే అధికా రులు, ఎస్ఐ పీవై ఆంజనేయులు ఆదివారం తెలిపారు. వారు మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం, కదిరి వైపుల నుంచి పంగల్ రోడ్డు ద్వారా రాప్తాడు నుంచి బెంగళూరు, హైదరాబాద్ కు వెళ్లే దారిలో రాప్తాడు రైల్వే గేట్ వద్ద మర మ్మతులు జరుగుతున్న సందర్భంగా మూసివేస్తున్నారన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని 24 వ వార్డులో చాలా సంవత్సరాలుగా ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ పనులను ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి చొరవతో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు.అయితే డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను నైరుతి రెడ్డి పరిశీలించారు.స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ నిర్మాణ పనులలో నాణ్యత మైన ముడి సరుకులను వాడాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని సలకంచేర్వు గ్రామనివాసులు ముత్యాల లీలావతి ముత్యాల పెద్ద కిష్టప్ప కుమార్తె అశ్విని వివాహం కు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. శింగన మల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, దైవ యత్నం, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ గౌస్, పాల్గొన్నారు.

మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నంద్యాల శాంతిరామ్ హాస్పిటల్ వారి సహకారంతో వైసీపీ మండల కన్వీనర్ బంబాయి రమేష్ నాయుడు,ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో కంటి వైద్యులు కేశవ్, ఆది, కంటిసమస్యలు ఉన్న 200 వందల మందికి కంటిపరీక్షలు నిర్వహించగా,వారిలో 120 మందికి కంటి శుక్లము,కంటి పైపోర తదితర కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించారు.వీరిలో మొదటి విడతగా 50 మందిని ఉచితంగా ఆపరేషన్ల కొరకు ఆసుపత్రి పంపడం జరిగిందని తెలిపారు.సిబ్బంది రామ్మూర్తి,ప్రకాష్, దీప,బొంబాయి బ్రదర్ వెంకట్ నాయుడు,స్టోర్ డీలర్ రాము,రాంమోహన్, దూద్ వలి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు, టిడ్కో గృహాల పట్ల ప్రభుత్వం స్పందించాలి

ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వకుంటే పట్టాలన్నీ వృధా
టిడ్కో గృహాలు గబ్బిలాలకు ఆవాసాలయ్యాయి
చెరువుల్లో పట్టాలిస్తే ఇళ్ళు ఎలా కట్టుకుంటారు
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వకుంటే వైసిపి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలన్ని నిరుపయోగంగా మారుతాయని ముఖ్య మంత్రి పేదోళ్ళ పట్ల సానుకూలంగా స్పందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని కల్పనా జోషి కాలనీ లో జగనన్న ఇళ్ళు,టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులతో జగదీష్ మాట్లాడారు. ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల స్వదస్తూరితో అర్జీలు సేకరించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలకు కావలసిన ఇసుక కంకర, సిమెంటు, ఇనుము ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లో పేదోళ్లు లక్షా ఎనభై వేలతో ఎలా ఇళ్ళు నిర్మించుకుంటారని వైసీపీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి జగనన్న ఇళ్ళకు సంబందించి నివేశస్థలాలు ఇవ్వడం సబబే అయినా కనీసం 5 లక్షల రూపాయలు లేకుంటే పేదోడి సొంతింటి కల నెరవేరదని విచారం వ్యక్తంచేశారు. పేద ప్రజల ఇంటి నిర్మాణానికి కేరళ ప్రభుత్వం 4 లక్షల 80 వేలు, తెలంగాణ ప్రభుత్వం 4 లక్షల రూపాయలు ఇస్తున్నారని గుర్తు చేశారు. అయితే ఏపిలో వైసీపీ ప్రభుత్వం పేదోడి ఇంటికి కేవలం 1 లక్షా ఎనభై వేలు మాత్రమే ఇవ్వడం అన్యాయమని ఏకరువు పెట్టారు.టిడ్కో గృహాల నిర్మాణం గత ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిందని అయితే వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా మిగిలిన 20 శాతం పనులు పూర్తి చెయ్యలేకపోయారని ఘాటుగా విమర్శించారు. టిడ్కో గృహాలు లబ్ధిదారులకు స్వాధీన పరచక పోవడంతో గృహాల్లో గబ్బిలాలు, ఇతర పక్షులు కాపురాలుంటున్నాయని ఎద్దేవా చేశారు. తెలుగు దేశం హాయాంలో అనేక మంది పేద ప్రజలకు ఇళ్ళ నివేశ స్థలాల పట్టాలు ఇచ్చారని ఇళ్ళు సైతం వారికి మంజూరయ్యిందని గుర్తు చేశారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటన్నిటి రద్దు చేసి లబ్ధిదారులకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఇదిచాలదన్నట్లుగా కంప్యూటర్ లో పేర్లు తొలగించక పోవడంతో బాదితులందరు లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు వీలుకాని పరిస్థితి ఉందన్నారు.వెంటనే కంప్యూటర్లో పేర్లు తొలగించి బాధితులను లబ్ధిదారులుగా గుర్తించాలని సూచించారు. మొత్తంగా రాష్ట్రంలో మరో 50 లక్షల మంది ఇళ్ళు లేని పేద ప్రజలు ఉన్నారని వారందరికి ఇళ్ళ స్థలాల ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.జగనన్న ఇళ్ళ పట్టాలు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చెరువుల్లో ఇచ్చారని ఆ స్థలాల్లో ఇళ్ళ నిర్మాణాలు సాధ్యం కాదని ప్రభుత్వం యోచించాలని హితవు పలికారు.చెరువుల్లో ఇచ్చిన పట్టాలు మార్చాలని మరోచోట లబ్ధిదారులకు అనువైన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల కోసమే ఈ ఉద్యమం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలని హితవు పలికారు. జగనన్న ఇళ్ళు, టిడ్కో గృహాల అంశంపై ఫిబ్రవరి 6 న మండల, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయాల వద్ద ఇప్పటి వరకు సేకరించిన లబ్ధిదారుల అర్జీలు సంభందిత అధికారులకు అందజేసే కార్యక్రమం ఉందన్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,వాలంటీర్లు లబ్ధిదారుల పట్ల ప్రభుత్వాన్ని అడగలేరని ప్రతిపక్ష పార్టీగా డిమాండ్ చేస్తున్న తమకు సహకరించాలని కోరారు.జగనన్న ఇళ్ళ నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలు వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రమణ, కల్పనా జోషి కాలనీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్, నగర కార్యవర్గ సభ్యులు ఎల్లుట్ల నారాయణ స్వామి, గాదిలింగ, జయలక్ష్మి, ఆనంద్, రమణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం టౌన్: పట్టణంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం టిడ్కో గృహాలు నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిదారుల వద్ద రూ500, 750, 25.000, 50వేల వరకు డిపాజిట్లు కట్టారని, కానీ ఇప్పటి వరకు అవి పూర్తి కాలేదని టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ సమీపంలో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లను ఆయన సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడ్కో నిర్మాణాలు నేటికి కూడా 90శాతం పూర్తి అయినట్లు చెబుతున్నారని, ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారిపోయిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా మూడున్నర సంవత్సరాలు పై పడుతోంది కానీ లబ్ధిదారులు డిపాజిట్లు కట్టి సుమారుగా 5 సంవత్సరాలు పై పడుతోందన్నారు. సీపిఐ తాలూకా సహాయ కార్యదర్శి గురుస్వామి, అంజి, ప్రశాంత్ రెడ్డి, అనిల్, కుమార్ రెడ్డి, నవనీత్ రెడ్డి, నరసింహులు, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: సీపీఐ రాష్ట్రసమితి పిలుపులో భాగంగా ,రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు గ్రామంలో , ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన జగనన్న ఇల్లు నిర్మాణానికి 1,80,000 కాకుండా ఐదు లక్షల కేటాయించాలని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు అర్జీలను అందజేయడం జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ ,సహాయ కార్యదర్శి బండారు శివ, రైతు సంఘం వెంకటనారాయణ, ఏఐటియుసి, జిల్లా కార్యదర్శి ,రాజు శాఖ కార్యదర్శి గోవిండ్ ముత్యాలప్ప, గోపాల్ నాయక్ శంకరయ్య, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: జగనన్న కాలనీలో లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వజ్రకరూరు మండలం చిన్న హెూతురు, పెద్ద హెూతురు, పొట్టిపాడు గ్రామాలతో పాటు మండల కేంద్రమైన వజ్రకరూరులో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్, సీనియర్ నాయకులు శ్రీధర్, మండల నాయకులు హనుమంతు, వీరితోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నియమ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ జిల్లా అధికారి డిటిసి శివరాం ప్రసాద్ డ్రైవర్లకు పట్టణ ప్రజలకు సూచించారు. పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ నుండి వినాయక సర్కిల్ వరకు ఆదివారం రోజున రహదారి భద్రత వారోత్సవాలు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జిల్లా చైర్మన్ జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ డిటిసి శివరాం ప్రసాద్, పాల్గొన్నారు.డ్రైవర్లు వాహన యజమానులు కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ. మోటార్ బైక్ యజమానులు తప్పక హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల ప్రాణాలకు ఎటువంటి ముప్పు ఉండదని సూచించారు,ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని అతివేగంగా వలన ప్రమాదాలు ముప్పు వాటిల్లుతుందని డ్రైవర్లకు సూచించారు, రాయదుర్గం.ఏంవిఐ విశ్వనాథ్ వైయస్సార్సీపీ నాయకులు రైతు విభాగ సంఘం అధ్యక్షుడు గౌని ఉపేందర్ రెడ్డి వాహన యజమానులు.డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల సందర్భంగాఆదివారం బుక్కరాయసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో " లిబాల్య వివాహాల నిర్మూలనలో సమాజం యొక్క బాధ్యతఅనే అంశం మీద వక్తృత్వ, వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు విద్యార్థినులకు నిర్వహించి, పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి జనవరి 24 తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వనున్నట్లు మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి శ్రీదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబాల్య వివాహాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రెండు రోజుల క్రితమే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. బాల్య వివాహాల నివారణ కోసం ఇక మీదట వరుడి నుండి, వరుడి తల్లిదండ్రుల నుండి మరియు వధువు తల్లిదండ్రుల నుండి విడి విడిగా అంగీకార పత్రం తీసుకోవాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త నాగేంద్ర, ఐసిపిస్ అధికారులు చంద్రకళ, నాగలక్ష్మి, ఐసిడియస్ సూపర్వైసర్ కౌసల్య, కేజీబీవీ సిబ్బంది హసీనాబేగం, జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థినులు పాల్గొన్నారు.

యువగలం పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-గుంతకల్లు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పేరుతో పాదయాత్ర చేపట్టిన సందర్భంగా ఆదివారం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగు యువత,టిఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ చేతుల మీదుగ యువగలం పోస్టర్లు విడుదల చేశారు. టిడిపి నాయకులు పవన్ కుమార్ గౌడ్ ,పార్లమెంట్ జిల్లా కార్యదర్శి గుమన్నురు వెంకటేష్,బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు శివన్న, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు వాల్మీకి రాము, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్,బందా నవాజ్, పులికొండ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి

విశాలాంధ్ర-ఉరవకొండ: కో అపరేటివ్ టౌన్ బ్యాంక్ పాలక మండలి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ఆదివారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి బాలగంగాధర్ తెలిపారు. మొత్తం 21 నామినేషన్లలో 1 నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు పేర్కొన్నారు. ముగ్గురు పిల్లలు కలిగి ఉన్నాడనే కారణంతో పిర్యాదుదారులు సమర్పించిన ఆధారాలకు అనుగుణంగా విశ్వనాత్ అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరించామని, 20మంది నామినేషన్లు ఎన్నికల నిబంధనల ప్రకారం ఉన్నాయన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు (సోమవారం) మధ్యాహ్నం 3 గంటల వరకు ఉందని పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ తరువాత ఎన్నికలు జరిగే అవకాశం ఉంటే అప్పుడు బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పీఐసీ రవి, బ్యాంక్ సీఈఓ వేదమూర్తి, డీఎల్సిఓ సతీష్, అనంతపురం ఎస్డిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

రైతు లోకం డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో ఆదివారం రైతు లోకం డైరీని రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు. సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ రైతులకు కావాల్సిన వివిధ రకాల పంటలకు అనుసరించాల్సిన పద్ధతులు డైరీలో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్, మండల సిపిఐ కార్యదర్శి నారాయణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, నాయకులు కాసిం పీరా, ధనరాజ్, మలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవా సంస్థకు అవార్డు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణానికి చెందిన నిస్వార్థ సేవా స్వచ్ఛంద సంస్థకు ఉత్తమ సర్వీస్ అవార్డు వచ్చినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ తెలిపారు. అభయ ఫౌండేషన్ 16వ వార్షికోత్సవం ఆదివారం హైదరాబాదులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సజ్జనర్ (ఐపీఎస్) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవా సంస్థ విద్యతో పాటు వాతావరణ కాలుష్యం నివారించే దిశగా చెట్లు పెంచడం, మూఢనమ్మకాలను నివారించడానికి చేసిన ఎన్నో సమాజ ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నిస్వార్థ సేవా సంస్థను ఎన్నిక చేసి ఆ సంస్థకు బెస్ట్ సర్వీస్ అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం నిస్వార్థ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ ను పూలమాలలు వేసి,శాలవాకప్పి అవార్డు ఇచ్చి సన్మానించారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నిస్వార్థ సేవా సంస్థకు బెస్ట్ అవార్డ్ రావడం మరింత బాధ్యతను పెంచిందన్నారు.

చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుంతకల్లు : గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా సునీల్ యాదవ్, వైస్ చైర్మన్ గా ఆర్సి నాగిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గుత్తి పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సభ్యుడు తలారి రంగయ్య వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైల నరసింహయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చిన్నబాబు గుంతకల్లు,గుత్తి, ఎంపీపీలు బీవి మాధవి, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు ,సర్పంచులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25న కలెక్టరేట్ ఎదుట నిరసన

విశాలాంధ్ర-పుట్టపర్తి: నెల 25న కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలు చేస్తున్నట్లు సిపిఐ, ఏ ఐ టి యు సి పిలుపునిచ్చినట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న పేర్కొన్నారు. ఆదివారం గణేష్ కూడలిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలైన పోస్కో, ఆదాని , అంబానీ లకు లాభాలు చేకూర్చడానికి ప్రజల ఆస్తులను తెగ నమ్మే చర్యకు చరమగీతం పాడటానికి జనవరి 27న విశాఖలో లక్ష మందితో కార్మిక మహాగర్జన జరుగుతుందన్నారు. ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బిజెపి ప్రభుత్వంపై రణభేరీ మోగించడానికి సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 23 24 తేదీలలో అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల వద్ద నిరసన దీక్షలు చేపట్టాలన్నారు. జనవరి 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలన్నారు. నెల 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, మహిళా సంఘం నాయకురాలు జయలక్ష్మి, సిపిఐ నాయకులు భాష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో సిపిఐ పోరుబాట పోస్టర్లను విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి నియోజక వర్గ కార్యదర్శి బి.కదిరప్ప హాజరయ్యారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయాలని పోస్టల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు అనే పేరుతో నిర్మాణం చేపట్టి జరిగిందని, అయితే జగనన్న కాలనీలో నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏమాత్రం కల్పించలేదని, అదేవిధంగా ఈ ప్రభుత్వం రూ.1,80,000 ఇస్తున్నదని, ఈ మొత్తం లబ్బదారునికి ఏమాత్రం ఉపయోగపడదని, కేవలం గుణాది కూడా కట్టుకోలేదని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ప్రతి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు నెల ఆరో తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, గృహ లబ్బిదారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు హసన్, ఎల్వి రమణ, సహాయ మండల కార్యదర్శి ఖాదర్ హుస్సేన్, శ్రీనివాసులు, హుస్సేన్ భాష, వెంగముని తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి వినతుల వెల్లువ

విశాలాంధ్ర-పుట్టపర్తి : కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవాన్ష్ చౌహాన్ కు వివిధ సంఘాల నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. జిల్లా కేంద్రం పుట్టపర్తిలో రెండు రోజు పర్యాటనకు వచ్చిన మంత్రికి స్థానిక సాయి ఆరాధనలో కలిసిన పలు సంఘాల నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఐజేయు జాతీయ కమిటి సభ్యుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు పుట్టపర్తి లో ప్రెస్ క్లబ్ కు గ్రంథాలయానికి సహకారం అందించాలని విధి నిర్వహణలో ఎందరో జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని కేంద్రం తగిన రక్షణ కల్పించాలని గతంలో కేంద్రం ఇచ్చిన 50% రైల్వే పాసులు యధాతధంగా పునరుద్ధరించాలని పక్కా గృహాలకు కేంద్రమే నేరుగా నిధులు ఇచ్చి నిర్మించాలని 30 ఏళ్లుగా పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు పదివేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. బెస్తలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువులలో చేపలు పట్టేందుకు బెస్తలకే ప్రాధాన్యత ఇవ్వాలని కొత్త జిల్లాగా ఏర్పడిన సత్యసాయి జిల్లాకు కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయా శాఖలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జ్యోతి చంద్రశేఖర్, సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీలలో ఇతర కులాలను చేర్చే జీవో నెంబర్ 52ను రద్దు చేయాలని వినతి పత్రం మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్, మోహన్ నాయక్, సోము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్యులకు రెండు నుంచి మూడు శాతం రిజర్వేషన్లు కల్పించాలని వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు సుంకు చంద్రశేఖర్ గుప్తా నాయకులు మారుతి ప్రసాద్, నాగరాజు తదితరులు మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

దాతలు సహకరించండి

విశాలాంధ్ర - ఆగళి: స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఒక నీటి (సింటెక్స్) ట్యాంక్ ను ఏర్పాటు చేసి సమస్యను తీర్చడానికి దాతలు సహకరించాలి. పాఠశాలకు నాడు నడు కింద ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశారు.ట్యాప్ ఆన్ చేసినప్పుడల్లా మోటర్ కాలిపోయి మరమ్మ తులకు గురవుతున్న నేపథ్యంలో ఆర్వో ప్లాంట్ పక్కన 1000 లీటర్ల సామర్థం గల సింటెక్స్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. పాఠశాలలో ఉన్నత పాఠశాల నుంచి 451 మంది విద్యార్థులు కళాశాల నుంచి 253 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం చేయడానికి విద్యా ర్థులు తాగునీటి కోసం పలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల సౌక ర్యార్థం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి 1000లీటర్ల సామర్థ్య గల నీటి ట్యాంకును ఏర్పాటు చేసి సమస్య తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వీడాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రజలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని అరిగెల పోతన్న హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అరిగెల గణేష్, సవేరా హాస్పిటల్ డాక్టర్ సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం రామగిరి మండలం కుంటిమద్ది లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆంజనేయస్వామి గుడి దగ్గర ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం అరిగేలా పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్లు గణేష్, సవేరా హాస్పిటల్ డాక్టర్ సందీపులు మాట్లాడుతూ ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్/ బిపి/ ఈసిజి/ 2డి ఏకో ఉచితంగా చేయబడిందన్నారు. ఆసుపత్రి పిఆర్ఓ సె క్షావలి, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ప్రధాన అర్చకుడు మృతి

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం మాజీ ప్రధాన అర్చకులు రమాకాంతశర్మ(66) ఆదివారం ఉదయం 8 గంటలకు మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ప్రస్తుతం లేపాక్షి ఆలయ అర్చకులుగా మృతుని కుమారుడు లక్ష్మీనరసింహాశర్మ పనిచేస్తున్నారు. 1975లో లేపాక్షి ఆలయంలో అర్చకులుగా చేరారు. అనంతరం ప్రధాన అర్చకులు అయ్యారు. 1975 నుండి 2007 వరకు ఆలయ అర్చకులుగా పనిచేసారు. 1976లో నూతన రథంను ఏర్పాటు కు కృషి చేశారు. అంతకుమునుపు రాతి చక్రాలు కలిగిన చిన్న రథం వుండేదని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం ఉదయం లేపాక్షిలో దహన సంస్కరణ జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

వికలాంగత్వం శరీరానికే కానీ మనసుకు కాదు

విశాలాంధ్ర-పుట్టపర్తి : వికలాంగత్వం శరీరానికే గాని మనసుకు కాదని

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్య రేఖ పిలుపునిచ్చారు. ఆదివారం సాయి ఆరామంలో సత్యసాయి జిల్లా దివ్యాం గుల సదస్సు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన జరగగా అందులో 2016 దివ్యాంగుల చట్టంపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో భాగ్యరేఖ పాల్గొన్నా రు.మరుగుజ్జుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిలేటి,ప్రసాద్ పాల్గొన్నారు. దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ....సదస్సులో పాల్గొన్న దివ్యాంగులకు దాదాపు 130 మందికి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.దివ్యాంగుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

శనీశ్వర దేవాలయంకు పాదయాత్ర

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా రొద్దం పెద్ద ఆంజనేయ స్వామి

దేవాలయం నుండి శ్రీరామ భక్త యువజన మండలి అర్చకులు గిరీష్ స్వామి ఆధ్వర్యంలో ఐదోసారి కర్ణాటక రాష్ట్రం పావగడ శనీశ్వర దేవాలయం ఆ ఉదయం ఆరు గంటల నుండి మండలం ఇతర ప్రాంతాల నుండి దాదాపు నాలుగు వేల భక్తాదులు పాదయాత్ర ద్వారా శనీశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తాదులకు త్రాగునీరు, అల్పాహారం, భోజనవసతి తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు, పెద్ద ఎత్తున మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రారంభమైన పూజా కార్యక్రమాలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండల కేంద్రంలో ఉన్న శ్రీ లలితా త్రిపుర సుందరి ఓంకారేశ్వర దేవాలయంలో 4 వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం పురోహితులు ఆలయంలో గణపతి పూజ, గోపూజ కార్యక్రమాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హెూమాలు చేపట్టారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్, ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్య ప్రకాష్ బాబు, జడ్పిటిసి కోటి సుధా తదితర ప్రముఖులు పాల్గొని ఆలయంలో పూజా కార్యక్రమాలను చేపట్టారు.పూజా కార్యక్రమాలు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు.24వ తేదీన శివపార్వతుల కల్యాణోత్సవం, అనంతరం గ్రామోత్సవం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మదనాపు కృపాకర్,జాంపుల అజయ్,యోగానంద చారి,అంజి పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడుంది

విశాలాంధ్ర-సోమందేపల్లి: రాష్ట్రంలో మైనార్టీ లకు 4 శాతం రిజర్వేషన్ అమలు పరచిన ఘనత రాజశేఖర్ రెడ్డిదైతే, వారికి అన్ని విధాలా అండగా ఉంటు, సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ప్రస్తుత సీఎం జగన్‌దేన ఎమ్మెల్యే శంకర్ నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రములో నక్కలగుట్ట కాలనీ వద్ద మైనారిటీలకు షాదీమహల్ కోసం ఎమ్మెల్యే 30 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. ఆదివారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే భూమిపూజ అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మైనారిటీ సోదరులను మరిచిన, వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడ లేనివిధంగా 4 శాతం రిజర్వేషన్ అమలుచేశారన్నారు. దీంతో మైనారిటీ లు అభివృద్ధి చెందారన్నారు. ముఖ్యమంత్రి గా జగన్ కూడా మైనారిటీ ల అభివృద్ధి కోసం కృషిచేస్తు వారి అభ్యున్నతికి దోహద వద్దారన్నారు. గతంలో చదువుకు నోచుకోని మైనార్టీలు నేడు విద్య లో రాణిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా మండలంలో షాదీమహల్ కలగాకలగాలి మిగిలుపోయిందన్నారు. పలుచోట్ల కేటాయించిన అవి నిర్మాణానికి నోచుకోకుండా అడ్డుపడడం జరిగిందన్నారు.హామీ ఇచ్చిన విధంగా అడిగిన వెంటనే స్థలం కేటాయించామని,నిర్మాణానికి తమ వంతుగా కృషిచేస్తానన్నారు.

హిదూపురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని. ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, జడ్పీటీసీ డీసీ అశోక్ కుమార్, సర్పంచులు గంగాదేవి నరసింహ మూర్తి, ఆంజినాయక్, కిష్టప్ప, లక్ష్మి నరసప్ప, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి వైస్ సర్పంచ్ వేణు, ఎంపీటీసీలు పూజారి ఈశ్వరయ్య, సొసైటీ అధ్యక్షులు కొల్లప్ప, ఆదినారాయణరెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, జయ రెడ్డి, నాగలూరు బాబు, శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రవీంద్రారెడ్డి రెడ్డి, నరసింహ మూర్తి, ఆదినారాయణ, శ్రీరాములు, అక్బర్, గంగాధర్, నరసింహులు, మండలం నూర్ బాషా దూదేకుల అధ్యక్షులు బాబు, మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్ వలి, జామియా మసీద్ ముట్టవల్లి మొహమ్మద్, బేల్దారి అక్రమ్ చంద్ బాషా, నజీర్, యుడీ కుల్లాయప్ప, యుడీ బాబు, కుల్లాయప్, దస్తగిరి, మాగేచెరువు బాబు, బొంబాయి బాబు, ఆన్సర్, డి కుల్లాయప్ప, అబ్దుల్, పీ సుభహాన్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలో రాబడిన రహస్య సమాచారం మేరకు ఆదివారం వన్టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ. సుబ్రహ్మణ్యం ,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాకీర్ హుస్సేన్, కానిస్టేబుల్ ఉమాశంకర్, రాజప్ప, నరసింహులు సహాయంతో స్టేషన్ పరిధిలో గల పార్థసారధి నగర్-సాయిబాబా గుడి సర్కిల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ లో అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న చిగిచెర్ల గ్రామానికి చెందిన ధళ్ళ వాయి కుళ్లాయప్ప, జిన్నే వెంకటేశులను తనిఖీ చేయగా, వారి వద్ద నుండి 40 ఆంధ్ర మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్కు పంపడం జరిగిందనీ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా అక్రమంగా మద్యం, గంజాయి అమ్మిన లేదా రవాణా చేసిన చట్టరీత్యా నేరమవుతుందన్నారు. పేకాట ఆడిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగిన ఎడల సెల్ నెంబర్..9440796831 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

అంగన్వాడి కేంద్రంలో పాము దర్శనం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండలంలోని ఎర్రజిన్నాన్నగారి పల్లి అంగన్వాడి కేంద్రంలో పులిపింజేరి పాము ఉన్నట్లు ఆదివారం స్థానికులు గుర్తించారు. పాము పెద్దగా ఉండటంతో బెంబేలెత్తిన గ్రామ ప్రజలు పామును చంపడానికి ప్రయత్నించారు. గ్రామానికి చెందిన ఓ యువకుడినీ పిలిపించి అతడిచేత చంపించారు. దీంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం అంగన్వాడీ కేంద్రానికి సెలవు దినము కాబట్టి మా పిల్లలు బతికిపోయారని, లేకుంటే పాముకాటుకు గురి కావలసిన పరిస్థితి ఉండేదని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారే కానీ వాటి చుట్టుపక్కల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు కంప చెట్లను తొలగించే కార్యక్రమం సంబంధిత అధికారులు ఏనాడు చర్యలు చేపట్టలేదని స్థానికులు వాపోయారు.

ఉత్కంఠ భరితంగా క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందుఎన్టీఆర్ శత

జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ కప్పు భాగంగా ఇందులో 50 టీములు తలపడుతున్నాయి. 5 వ రోజు ఆదివారం ఉదయం సోమందేపల్లి మండలం వెలగమేకలపల్లి గ్రామం, పెనుకొండ త్రివేంద్ర నాయుడు టీములు తలపడగా వెలగమేకలపల్లి టీం 16 ఓవర్లలో 170 పరుగులు చేయగా, త్రివేంద్ర నాయుడు టీం 10 ఓవర్లలో 83 రన్నులకు ఆల్ ఔట్ అయ్యారు. వెళగమేకలపల్లి మ్యాచ్ విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ధ మ్యాచ్ వెలగమేకపల్లి నాగార్జునకు అందచేసిన తెదేపా రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, సర్పంచ్ శ్రీనివాసులు, చంద్ర శేఖర్, సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ నరసింహులు,గబ్బర్ నరసింహులు వాసుదేవరెడ్డి, మణికంఠ, నంజప్ప, బాలాజీ నాయక్, మారుతి , టీం ఆర్గనైజర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

విశాలాంధ్ర-పరిగి: పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పీఎం శ్రీ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని సమగ్ర శిక్ష డిప్యూటీ డైరెక్టర్ సుప్రకాష్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఎంపిక కోసం జిల్లా స్థాయిలో ఎంపికైన పరిగి మండలం కోడిగిన హళ్లి గురుకుల ప్రతిభ పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం పాఠశాల విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులు, విద్యా వసతులను ఆయన పరిశీలించారు. అనంతరం సుప్రకాష్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం జాతీయస్థాయిలో 14,500 పాఠశాలలు ఎంపిక కావడం జరిగిందన్నారు. సత్యసాయి జిల్లా డీఈవో మీనాక్షి, ఏ ఎం ఓ మహేందర్ రెడ్డి, పరిగి ఎంఈఓ లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఆటో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు తప్పక పాటించాలని ఎస్సై నరసింహుడు తెలిపారు. జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆటో డ్రైవర్లకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్సులు తప్పక పొంది ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఐక్యంగా సమస్యలను సాధించుకుందాం

విశాలాంధ్ర-తనకల్లు: ఐక్యంగా లేకపోవడం వల్లే వడ్డెర్లు అన్ని రంగాల్లో

వెనుకబడ్డారని ఐక్యంగా ఉండి అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని వడ్డెర సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు కిష్టప్ప తెలిపారు. మండలం లోని వడ్డెర కులస్తులంతా ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని పలు సమస్యలపై చర్చించి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బేల్దారి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా జయరాజ్, ఉపాధ్యక్షులుగా డి.శ్రీనివాసులు, జె.రవి,గౌరవ సలహాదారులుగా వడ్డే భాస్కర్, చిన్న రెడ్డప్ప, ఓబులేసు,పూజారి నారాయణప్ప,శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీగా వి.మధు, రామాంజనేయులు, కే.అంజనప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణప్ప మాట్లాడుతూ ఐక్యతలేకే గుర్తింపు రావడం లేదని, అన్ని వర్గాల్లో వెనుకబడి ఉన్నామని, మనమందరం ఏకతాటిపై నిలిచే అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 5న జరిగే మహాసభకు వడ్డెర సోదరులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా యోగివేమన విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - హిందూపురం: రెడ్డి యోగి వేమన విగ్రహాన్ని పట్టణంలోని



బసవన్నపల్లి వద్ద రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో, ద్విచక్ర వాహన ర్యాలీ బస వనపల్లి వరకు భారీ ఎత్తున జరిపారు. ముందుగా కార్యక్రమంలో రెడ్డి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి రెడ్డి యోగి వేమన విగ్రహాన్ని, జేఏసీ కుల బంధువులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకురాలు చౌలూరు మధుమతిరెడ్డి, బలరాం రెడ్డి, మారుతి రెడ్డి, గుడంపల్లి వేణు రెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కౌన్సిలర్ సునీత రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు సీమంతం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని 25 వ వార్డు సచివాలయం

పార్థసారధి నగర్-2 లో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్న ఉమా దేవికి ఆదివారం సీమంతం కార్యక్రమాన్ని ,25 వ వార్డు కౌన్సిలర్ మేడా పురం వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో సచివాలయ వాలంటీర్లు, సిబ్బంది పాల్గొని,సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: 21వ తేదీ హిందూపురం ఎంజీఎం స్కూల్లో,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎస్జీఎఫ్ జిల్లా కరాటే ఎంపికలు కార్యదర్శి అంజన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ధర్మవరంకు చెందిన మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని, చక్కటి ప్రతిభను చాటారని కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా తెలిపారు. అనంతరం వారు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ అండర్- 14 బాలికల్లో కె. హర్షిని- గోల్డ్ మెడల్, ఈ. అంజలి- బ్రాంచ్ మెడల్, వి. శిరీష- బ్రాంచ్ మెడల్, అండర్ -14 బాలుర లో మైనస్ 35 కేజీల లో ఎం. మోహన్- గోల్డ్ మెడల్, జె. సుశాంత్ రాయల్- సిల్వర్ మెడల్, మైనస్ 40 కేజీలు లో పి. పాలెం మహీధర్- బ్రాంచ్ మెడల్, మైనస్ 45 కేజీల్లో ఎం. మోక్షిత్ కుమార్- సిల్వర్ మెడల్, మైనస్ 50 కేజీలు లో ఏ. అజయ్ కుమార్- బ్రాంచ్ మెడల్, అండర్ 19 లో ఎస్. రియాజ్ అహ్మద్, మైనస్ 55 కేజీల లో గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగిందన్నారు. ఈ విద్యార్థులందరినీ కూడా స్కూల్ గేమ్స్ కార్యదర్శి అంజన్న, మురారి, మురళీ కృష్ణారెడ్డి, షాకీర్లు కరాటే లో మంచి నైపుణ్యాన్ని ఇచ్చిన ఇనాయత్ భాషను అబినందించారు. కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు, కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం. మేరీ వర కుమారీ అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

కళ్యాణ మహెూత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని బసవన్న కట్ట వీధి-తేరు బజార్ ప్రక్కన సందులో గల శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం దేవాలయ కమిటీ జన్నే వెంకటేష్, జెన్నే సురేష్ భక్తాదుల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరుగు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆదివారం ఉదయం గంగపూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, కలశ స్థాపన, నవగ్రహ ఆరాధన, మహా గణపతి హెూమం తదితర కార్యక్రమాలను అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాల పూజ, నవగ్రహ హెూమాలు, శైయదివాసము, అష్టావధాన సేవ తది కార్యక్రమాలు అర్చకుల ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం ఉత్సవమూర్తులకు ప్రాణ ప్రతిష్ట ,కలశార్చన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం భక్తాదుల నడుమ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవం కూడా నిర్వహిస్తామని, తదుపరి అన్నదాన కార్యక్రమం తో పాటు, సాయంత్రం గ్రామోత్సవం కార్యక్రమం కూడా ఉంటుందని వారు తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గ పరిధిలోని బత్తలపల్లి మండలం ఆర్డిటి క్రీడా మైదానంలో శనివారం జరిగిన ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు ఎంపిక కబడ్డీ పోటీల్లో ధర్మవరం కబడ్డీ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను ఘనపరచడం జరిగిందని కబడ్డీ కోచ్ పృధ్వి తెలిపారు. అనంతరం వారు ఆదివారం మాట్లాడుతూ రాష్ట్ర కబడ్డీ స్థాయికి ఎంపికైన వారిలో ఉష, శ్రీనివాసులు, రాజు, మణిదీప్, తానియా కలరని తెలిపారు. ఈ కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నం అరకు పాలెంలో జరగబోయే 70వ సీనియర్ కబడ్డీ క్రీడా పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిటి ఆర్డి ప్రమీల, ఏటిఎల్ శ్రీనివాసులు, ఆర్డిటి కోచ్ అనిల్, రాజశేఖర్లు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకోండలో ఆదివారం రోడ్డు భద్రతా

వారోత్సవాల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో వాహన డ్రయివర్లకు మరియు వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం జరిగింది. మొదటగా శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ కార్తిక్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం రవాణా శాఖ అధికారులు డి.ఎస్.పి హుస్సేన్ పీరా ముఖ్యమైన సలహాలు సూచనలు చేశారు. స్థానిక డియస్పీ వెంట పెనుకోండ యస్ ఐ రమేష్ బాబు, సోమందేపల్లి యస్ ఐ విజయ్ కుమార్ కూడా హెల్మెట్ వేసుకుని వారు కూడా బుల్లెట్ బైకులు నడిపిన అనంతరం సమావేశంలో అధికారులు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు వాహన చోదకులకు సూచనలు సలహాలు చేశారు.

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కనిశెట్టిపల్లి, కోడూరు గ్రామాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు, కార్డన్ , సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, మధ్యము, గుట్కా అమ్మే వారి గృహాలు, దుకాణాలు పరిశీలన చేసి గ్రామ సభ నిర్వహించారు. గొడవల జోలికి వెళ్లకూడదని, మద్యానికి బానిస కావద్దని, మద్యము, గుట్కా అమ్మే వారి యొక్క సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం సేవించి వా హనంనడపకూడదని తెలియజేయడమైనది.పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వేకు సహకరించాలి

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం రూరల్ పరిధిలోని కిరీకెర గ్రామ రెవెన్యూ అధికారి మోహన్ బాబు, వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షణ పథకం గురించి తెలియజేసే బ్యానర్లను జన సందడి ఉండు స్థలాలలో, అక్కడక్కడ ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ, వైయస్సార్ జగనన్న ఊహకు గురించి వైఎస్సార్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద నూరు సంవత్సరాల తర్వాత భూమిని సర్వే చేసి, హద్దులు నిర్ణయించి రైతులకు భూ హక్కు పత్రం మంజూరు చేస్తామని, ప్రజలకందరికీ రీసర్వే గురించి తెలిసేలా రీ సర్వే వల్ల ఉపయోగాలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని, రీ సర్వే కి ప్రజలు అందరూ సహకరించాలని గ్రామ రెవెన్యూ అధికారి మోహన్ బాబు తెలియజేశారు.